ఆంధ్ర పత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28 20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

ఉదయం *

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
7—2—1978

THEANDHRAPATRIKA
Regd. H/ VJ No. 4

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 64
సంచిక : 301
పుటలు : 6
వెల : 30 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
3 నెలలకు	9-75	10-40
6 నెలలకు	19-50	20-80
12 నెలలకు	39-00	41-60

చిన్న రైతుకు పెక్కు లాభాలు: ఇందిరా కాంగ్రెస్ వాగ్దానం

పార్టీ ఎన్నికల ప్రణాళిక విడుదల: పౌరులందరికి ఆరోగ్య పరీక్ష పథకం అమలుకు హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలో చిన్న మధ్య తరగతి రైతాంగాన్ని భారీ ఎత్తున కూడగట్టుకునే దోరణిలో ఇందిరాకాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికను రూపొందించింది.

వారికి అన్ని రకాల సౌకర్యాలు చేస్తామని— అర్థికంగా బలహీనంగా ఉన్న వర్గాలకు అన్నిరకాల సహాయాలు చేస్తామని అందు వాగ్దానం చెయబడింది.

అది త్వరలో పంటలు— పశువులభీమా పథకం ప్రవేశ పెడతామని— భారీఎత్తున వ్యవసాయ పరిశ్రమలు నెలకొల్పుతామని, చిన్న మధ్య తరగతులకు ఎక్కువ బ్యాంకు సౌకర్యాలు కల్పిస్తామని—ఐదెకరాల మెట్ట భూమికి సమానమైన భూమిపై శిస్తు మినహాయిస్తామనిఅందు ప్రత్యేకంవాగ్దానం చేయబడింది.

జనతా పార్టీ నాయకులు భూస్వాముల ప్రయోజనాలు సాధారణ రైతుల ప్రయోజనాలు ఒకటేనన్నట్లు వ్యవహరించిన్న రైతులను కొల్ల గొడతారని ఆ ప్రణాళికలో హెచ్చరించడం జరిగింది.

పార్టీ ఎన్నికల ప్రణాళికను నేడు శ్రీమతి మారకతం చంద్రశేఖర్— (శ్రీ పి. వి. నరసింహారావు విడుదల చేశారు. ఆంధ్ర, ఉత్కళ, కర్నాటక— మహారాష్ట్ర మేఘాలయ రాష్ట్రాలన్నిటికి ఒకే సమాన్య ప్రణాళిక అది.

ఇందిరా కాంగ్రెసు కొత్తగా నిర్మాణమవుతున్న స్వర్ణ వర్గాలలో జనతాపార్టీ లాంటిదే అవుతుందని అందు ఆరోపించబడింది.

దేశీయ, వైదేశిక విధానాలలోను, కార్యక్రమాలలోను ప్రభుత్వ వైఫల్యాలు అందు బాహాటా చేయబడింది. జాతి ఆర్థిక పరిస్థితి దిగజారిపోవడానికి కొంత కారణం ప్రభుత్వ అసమర్థత కాగా, ఎక్కువ కారణం ఆ పార్టీ నిస్వార్థ సిద్ధాంతాలే స్వధవం అని అందు నిర్మాణించబడింది.

—:o:—

ఇందిరా కాంగ్రెసు 'హస్తం'లో అదృష్ట రేఖలేదు: శ్రీ పాయ్

బెంగుళూరు, ఫిబ్రవరి 6: తమ పార్టీ ఇచ్చిన హస్తం గుర్తు అభయ హస్తమని శ్రీమతి గాంధి అంటున్నప్పటి గాని— ఆ హస్తంలో అదృష్ట రేఖ మాత్రం లేదు అని మాజీ మంత్రి శ్రీ టి. ఏ. పాయ్ పేర్కొన్నారు. కాంగ్రెసు కార్యకర్తల సభలో చమత్కరించారు.

జాతి శ్రేయస్సు దృష్ట్యా ఇప్పుడైనా ఈ హస్తం ఉపయోగంలోకి రావాలి అని ఆశిద్దాం అన్నారాయన.



సంజయ్ గాంధి పర్యటనకు ఏర్పాట్లకై సి. బి. ఐ. ఆదేశం

విమద్ లాల్ ముందుముఖ్యమంత్రివాజ్మూలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : శ్రీ సంజయ్ గాంధికి రాజమర్యాదలు బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా 1976లో కేంద్ర గూఢచారిసంస్థ (సి. బి. ఐ.) నుండి రాష్ట్రపోలీస్ ఇంటెలిజెన్స్ విభాగానికి లిఖితపూర్వకమైన ఆదేశాలు జారీచేయబడినట్లు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పేటి మధ్యాహ్నం విమద్‌లాల్ సంఘం ముందు ఇచ్చిన వాజ్మూలంలో తెలియజేశారు.

అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అభ్యర్థనపై తాము శ్రీ సంజయ్ గాంధిని పొల్కగూడెం అప్పించవలసినచ్చిందని కూడా శ్రీ వెంగళరావు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావువిమద్‌లాల్ సంఘం ముందు హాజరవుతున్నారని తెలిసి జాబిలీహాల్ న్యాయవాదులు, ప్రముఖులు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. మధ్యాహ్నం 2—15 నిమిషాలకే జాబిలీహాల్ ద్వారాలు మూసివేయబడినాయి. హాలంతా క్రిక్కిరిసిపోయింది. కొందరు సంఘాలు శాసనసభ్యులు కూడా విచారణ కార్యక్రమాన్ని చూడడానికి కుతూహలంతో వచ్చారు.

వేదికపై వేసిన ప్రత్యేక కుర్చీపై కూర్చుని శ్రీ వెంగళరావు న్యాయవాదులు, కమిషనరు అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చారు. ముందుగా ఒక ప్రకటనను ముఖ్యమంత్రి కమిషన్‌ముందు దాఖలు చేశారు.

సింగరేణి కాలరీస్ సంస్థలో తన యిష్టానుసారం రాజ్యం ఏర్పాటు చేసుకున్నట్లు చేసిన ఆరోపణ నిరాధారమయిందని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ వి. ఎస్. రామన్‌ను సింగరేణి సంస్థలో అడిషనల్ మేనేజింగ్ డైరెక్టరుగా నియమించిన పరిస్థితులను గురించి న్యాయవాది అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ శ్రీ విద్యాసాగర్ ఆనంద్ అధ్యక్షునిగా, మేనేజింగ్ డైరెక్టరుగా పదవీవిరమణ చేసే దశలో శ్రీ రామన్‌ను నియమించినట్లు తెలియజేశారు. శ్రీ విద్యాసాగర్ పదవీవిరమణ జరుగనున్నందున ముందు అక్కడి పరిస్థితులు, పనులు అవగాహన చేసుకునేందుకు శ్రీ రామన్‌ను ఆదనపు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించడానికి కేంద్ర ప్రభుత్వ పర్మిషను కోసం రప్పించామని శ్రీ వెంగళరావు తెలిపారు.

సింగరేణి కంపెనీ యిచ్చే కంట్రాక్టులలో ముఖ్యమంత్రిగా తమకెట్టి ప్రమేయం లేదని ఆయన అన్నారు. వెంగళరావుగారు కూడా తమకెట్టి ప్రమేయం లేదని ఆయన తమ సమాధానాన్ని తిరిగి చెప్పినప్పుడు హాలు అంతా నవ్వుతో నిండిపోయింది.

సింగరేణి వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి ప్రభుత్వానికి ఎటువంటి అధికారం లేదని తాము ఎన్నడూ ఆ సంస్థ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని శ్రీ వెంగళరావు మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

కాంగ్రెస్ పార్టీలోని తన అనుచరులు ఎవరినీ సింగరేణి సంస్థలో ఉద్యోగాలకు నియమించలేదని ఆయన చెప్పారు.

శ్రీ సాంత వెంకటేశం వ్యవహారం మార్కెటింగ్ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికలో వచ్చారని అందులో తమ ప్రమేయం లేదని శ్రీ వెంగళరావు అన్నారు.

శ్రీ వెంకటప్పయ్యను సింగరేణిసంస్థ యూజమాన్యంలోనినూతన్‌బజార్ డైరెక్టర్ పదవి పాలకవర్గ సభ్యత్వం యివ్వడం గురించి గాని మహిళా కళాశాల పాలకవర్గంలో నియామకం గురించి గాని తనకు ఏమీ తెలియదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ ఎస్. నరసింహారావు, శ్రీ పి. గోపాలరావు అనువారలు తమకుగాని, తమ కార్యకర్తగాని బంధువులు కారని ఒక ప్రశ్నకు శ్రీ వెంగళరావు జవాబిచ్చారు.

తమ పాలాల్లో మంచినీటి బావుల త్రవ్వకానికి రెండు సందర్భాల్లో సింగరేణి సంస్థవారి యంత్రాలను వినియోగించినట్లు,, తమ కుమారుడు తమకు చెప్పారని శ్రీ వెంగళరావు అన్నారు. ఆ ప్రాంతంలో భూగర్భ జలసంపద లేదని, అందువల్ల వ్యవసాయ బావుల కోసం ఆ యంత్రాలను ఉపయోగించ ప్రశక్తిలేదని ఆయన చెప్పారు.

ఆ ప్రాంతంలో భూగర్భ జలసంపద గురించి తాము పదేళ్లు అధ్యయన జరిపించామని, అక్కడ భూగర్భ జలసంపద లేదని ఆయన అన్నారు.

బయ్యనగూడెం, పెనుబల్లి గ్రామాలలో గల తమ భూమిలో మంచినీటి బావికోసం మాత్రం సింగరేణి సంస్థవారి యంత్రాలు

(మిగతా 3 వ పేజీలో)

ఎమర్జన్సీని సిఫార్సు చేసింది శ్రీ సిద్ధార్థ శంకర్ రే : శ్రీమతి గాంధీ ఆరోపణ

చండీగఢ్— ఫిబ్రవరి 6 : అప్పటి పరిస్థితిలో చట్టబద్ధము, రాజ్యాంగబద్ధము కాని చర్య ఎమర్జన్సీ విధింపుకు పెట్టమని అప్పటి పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే తదితరులు తమకు సిఫార్సు చేశారని పూర్వ ప్రధాని శ్రీమతి గాంధి నేడిచట విక్కిరిసి జరిగిన విశేషార్థ సమావేశంలో ప్రకటించారు.

పరిస్థితిని అదుపు చేయడానికి తాము అనేక ఇతర మార్గములు అన్వేషిస్తుండగా శ్రీ రే ఎమర్జన్సీ విధింపు ప్రస్తావించారు దామె ఎమర్జన్సీ విధింపు ఒక్కటే ప్రభుత్వానికి తగిన ఫని అని లేకపోతే అరాజకం కల్లోలం చెలరేగుతుందని తమకు సలహా ఇవ్వబడిందని ఆమె అన్నది.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధి ఆశ్చర్యం కల్గించే చకితం చేసే చర్యగా ఎమర్జన్సీ విధింపబడ్డదన్నదామె. సమావేశానికి గంట ఆలస్యంగా వచ్చిన శ్రీమతి గాంధి కృతజ్ఞతార్పణలు చెప్పి కొబ్బరిబోండాం నీళ్లు తాగింది. తాము తమ మిత్రులు కాంగ్రెసులో ప్రత్యేక నివారించేందుకు ఎంతో ప్రయత్నించామని అయితే మరి కొందరు ఏమైనా సరే పార్టీని చీల్చి తమను తొలగించేయాలని నిశ్చయించుకున్నారని ఆమె ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పింది.

జనతా పార్టీపై తన ఆరోపణలను పునరుద్ఘాటిస్తూ ధరలు ఎగబడి దిగుతున్నాయని— హరిజనులపై చెప్పలేనన్నిటికి దారాలు జరుగుతున్నాయని— కులతత్వం దివ్య చర్యలయిపోయిందని— వ్యక్తిస్వాతంత్ర్యం, ధర్మపాలన అనేవి మృగ్యమై పోయాయని ఆమె అన్నది.

పెద్దనోట్లు చలామణి రద్దు రాజకీయ చర్య అని అయితే ఆర్థికంగా దానివల్ల కొంత మంచి జరిగిందని ఆమె అన్నది. బహుళ జాతీయ సంస్థలకు భారతలో స్థానం కల్పిస్తున్నందుకు జనతా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించి అది స్వావలంబనకు అడ్డుపడుతుందన్నది. రక్షణ ఉత్పత్తి, పబ్లిక్ రంగం విషయాల్లో కూడా జనతా పార్టీ విధానాలను శ్రీమతి గాంధి విమర్శించారు.

తాము ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యూలరిజం, అలీన విధానాలను కోరుతున్నామని, తమ పార్టీతో ఏకీభవించాగానే ఏ పార్టీ తోను ఈ మధ్యకాలం విషయాలో రాజీ అనేది ఉండదని ఆమె అన్నది.

—:o:—

మసానీ నియామకం: ఇమామ్ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అల్పసంఖ్యాక వర్గాల కమిషన్ అధ్యక్షుడిగా శ్రీ మిను మసానీని నియమించడం ఎట్లా జమామసీదు ఇమామ్ జనతా పార్టీ నాయకులను తన తీవ్ర నిరసనను తెలిపినట్లు తెలియవచ్చింది.

ఇమామ్ పేడిక్కడ ఒక విందులో జనతా నాయకులను కలుసుకున్నారు. శ్రీ మసానీ ఎప్పుడూ కూడా మైనారిటీ వర్గాల కోసం పాటుపడలేదని ఇమామ్ వారికి చెప్పారు. శ్రీ మసానీ నియామకం గురించి అల్పసంఖ్యాకవర్గాల నాయకులను సంప్రదించారా అని ఆయన వారిని అడిగారు. విందుకు జనతా అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ శ్రీయుతులు జగజీవన్ రామ్, హెచ్. ఎన్. బహుగుణ, రామ్‌ధన్, రామకృష్ణ హెగ్డే హాజరయినారు.

ఏడాది క్రితం తనకు చేసిన వాగ్దానాలు నెరవేర్చబడనందుకు ఇమామ్ కోపంగా వున్నట్లు చెప్పబడుతోంది.

—:o:—

ప్రముఖ టెన్నిస్ ఆటగాడు ఎం. వి. జి. అప్పారావు మృతి

బొంబాయి, ఫిబ్రవరి 6 : ప్రముఖ టెన్నిస్ ఆటగాడు, శ్రీ ఎం. వి. జి. అప్పారావు స్వల్ప అస్వస్థత అనంతరం నేడిక్కడ జస్లోక్ ఆసుపత్రిలో మృతిచెందారు. టెన్నిస్ ఆట గురించి ఆయన పెక్కు రచనలు చేశారు.

కాశ్మీర్ సమస్య పైనే భారత్, పాక్ మౌలిక విభేదాలు: వాజ్‌పేయితో చర్చల అనంతరం జియా ప్రకటన

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 6 : భారత్, పాకిస్తాన్ల మధ్య మనుగడకున్న విభేదాలు ప్రధానంగా ఒకే ఒక సమస్యపైన కాశ్మీర్ సమస్యపైన ఉన్నాయని, ఈ సమస్య సిమ్లా ఒప్పందంలో చేర్చబడిందని పాకిస్తాన్ ప్రధాన సైనిక పాలనాధికారి జనరల్ జియావుల్ హక్ నేడు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం జరగాలని ఆయన చెప్పారు. ఆ సమస్య పరిష్కారానికి ఆవశ్యకమయినదని తాను అనుకోవడం లేదని ఆయన అన్నారు.

జనరల్ జియా భారత విదేశాంగ మంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపేయీతో గంటన్నర సేపు చర్చలు జరిపిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చర్చలు చాలా అద్భుతంగా, సుహృద్భావ పూర్వకంగా జరిగాయన్నారు.

శ్రీ వాజపేయీ తానూ ఒకరి అభిప్రాయాలను ఒకరు అర్థం చేసుకోవడం చాలా ఆహ్లాదకరంగా జరిగిందని, ఆయన చెప్పారు. సిమ్లా ఒప్పందం దృష్ట్యా కాశ్మీర్ సమస్య గురించి తాము చర్చించామని ఆయన తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాల మార్పిడులు పంటవాటి గురించి కూడా మాట్లాడామన్నారు. అన్ని స్థాయిలలోను ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకోవడం చాలా మంచిదని ఆయన భావించారు.

జనరల్ జియా చేసిన ప్రకటనలను బట్టి, ఇతర సూచనలను బట్టి కాశ్మీర్ సమస్య పరిష్కారం జరిగేలోగా భారత్‌తో సంబంధాలను మెరుగుపరచుకోవాలని పాకిస్తాన్ ఆరాంగ్రిస్తున్నట్లు కనిపిస్తోంది.

శ్రీ వాజపేయీ జనరల్ జియాను కలుసుకున్నప్పుడు జనరల్ జియాను భారత్ రావలసిందిగా ఆహ్వానిస్తూ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పంపిన లేఖను అందజేశారు. జనరల్ జియా ఈ ఆహ్వానానికి కృతజ్ఞతలు తెలిపారు.

జనరల్ జియాతోను, శ్రీ ఆగాషాహీతోను శ్రీ వాజపేయీ జరిపిన చర్చలలో వాణిజ్య వ్యవహారాలు వలలో ఇరు విద్యుత్ ప్రాజెక్టు అప్పిపోయిన రక్షణ నిబ్బంది సమస్య ప్రస్తావనకు వచ్చాయి. తప్పిపోయిన రక్షణ నిబ్బందికి సంబంధించిన వివరాలను అందజేస్తే తాము వారి గురించి ఆరా తీయించగలమని జనరల్ జియా చెప్పినట్లు తెలుస్తున్నది.

పోటీ నుండి లష్కరీ విరమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : నవతీనగర్ స్థానంలో జనతా అభ్యర్థిగా నామినేషను దాఖలు చేసిన కార్మిక నాయకుడు శ్రీ సీల్ సింగ్‌లష్కరీ తాను పోటీనుండి విరమించినట్లు నేడిక్కడ ప్రకటించారు.

జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, శ్రీ జార్జి ఫెర్నాండేజ్, శ్రీ మధు లిమాయేల విజ్ఞప్తిని అనుసరించి తాను పోటీనుండి విరమించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

జనతా మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందంప్రకారం నవతీనగర్ స్థానం మార్క్సిస్టులకు కేటాయింపబడింది. ఈ స్థానం జనతాకు విడిచిపెట్టడానికి చంద్రశేఖర్ ప్రభృతులు చేసిన అభ్యర్థనకు మార్క్సిస్టు పార్టీ అంగీకరించలేదు.

మిత్రులుగా పోటీచేయడానికికూడా వారు అంగీకరించక పోవడంతో తాము పోటీ నుండి విరమించినట్లు శ్రీ లష్కరీ వివరించారు.

అసెంబ్లీ ఎన్నికలలో వివిధ పార్టీల పోటీ తీరుతెన్నులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో పోటీచేస్తున్న పార్టీలలో ఇందిరాకాంగ్రెసు, కాంగ్రెసు, మార్క్సిస్టుపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనతా పార్టీ ఉన్నాయి. 646 మంది ఇండిపెండెంటు అభ్యర్థులు కూడా ఉన్నారు.

ఎలాంటి ఎన్నికల పర్యటనలు లేకుండా ఇందిరా కాంగ్రెసు అభ్యర్థికస్థానాలలో పోటీ చేస్తున్నది. జనతాపార్టీ తరపున 265మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కాంగ్రెసు తరపున 254 స్థానాలకు సర్దుబాటు చేసుకున్న కమ్యూనిస్టుపార్టీ 30స్థానాలు వదలిపెట్టారు. మిగతా స్థానాలలో ఇండిపెండెంటులను నిలబెట్టారు.

సత్తుపల్లి నియోజక వర్గంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావులో ప్రముఖ కవి శ్రీ కాళోజి నారాయణరావు పోటీ చేస్తున్నారు. ఆరుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్న ఈ నియోజక వర్గంలో శ్రీ నారాయణరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. జనతా, మార్క్సిస్టులు బలపరుస్తున్నారు. పోటీలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థికూడా వున్నారు. మార్క్సిస్టులు జనతా సర్దుబాటు చేసుకోన్నారు.

శాసనసభ జనతా పక్షనేత నాయుడు శ్రీ ఇ. అయ్యపు రెడ్డి కమ్యూలు జిల్లా పెద్దాపురం నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆరుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు పోటీచేస్తున్న నియోజకవర్గంలో ఆరుగురు అభ్యర్థులు ఉన్నారు.

కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం నుండి మార్క్సిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఏడుగురు కాంగ్రెసు అభ్యర్థులు కూడా ఉన్నారు.

గుంటూరు జిల్లా ఎంగంగిరి నియోజక వర్గంనుండి కాంగ్రెసు మద్దతుతో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ పోటీ చేస్తున్నారు.

ఖమ్మం కాంగ్రెసు అభ్యర్థుడు డా. చెన్నారెడ్డి పేద్దపల్లి నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు. వీరితో శ్రీ వందేమాతరం రాజచంద్రరావు పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి జనతా పార్టీ నాయకుడు శ్రీ కొండ లక్ష్మణబాపూజీ భోగిరి నియోజక వర్గంనుండి పోటీచేస్తున్నారు. ఇక్కడ సి.పి.ఐ. నుద్దుగుల కాంగ్రెసు అభ్యర్థి నుండి ప్రతిఘటన ఉంది.

హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగరం నియోజక వర్గం నుండి జనతా నాయకురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కే. రాజమల్లు పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి టి. శాంతాబాయ్ ఉన్నారు.

కాకినాడ నియోజకవర్గంలో ఎన్.జి.ఓల నాయకుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, శ్రీ సి.ఎం.కె.రావుల పోటీచేస్తున్నారు.

ఈ నియోజకవర్గంలో ఎనిమిదిమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జనతా అభ్యర్థిగా శ్రీ కాలా జనార్దనరావు పోటీలో ఉన్నారు.

నిజామాబాద్ జిల్లా బాలకొండ నియోజకవర్గంలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి మాజీమంత్రి శ్రీ జి. రాజారామ్ జనతా, కాంగ్రెసు అభ్యర్థులతో ముక్కోణపు పోటీలో ఉన్నారు.

హైదరాబాదు జిల్లా

తాండూరు నియోజకవర్గంనుండి మాజీ మంత్రి శ్రీ మాణిక్‌రావు పోటీచేస్తున్నారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు పోటీచేస్తున్న అవనిగడ్డ నియోజకవర్గంలో జనతా అభ్యర్థి రవి మొత్తం అయిదుగురు అభ్యర్థులు ఉన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ కె. చొక్కారావు జనతా పార్టీ అభ్యర్థిగా కరీంనగర్ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు. శ్రీ జె.ఆర్ గోపాలరావు వీరితో ఇండిపెండెంటుగా పోటీచేస్తున్నారు. ఈనలుగురు కాంగ్రెసు, కమ్యూనిస్టులు బలపరుస్తున్నారు.

మాజీ మంత్రులు శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ లుకలాపు లక్ష్మణదాసు, శ్రీ సూర్యనారాయణరాజు కూడా జనతా అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు.

ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా పోటి

(మిగతా 6వ పేజీలో)

శ్రీ మొరార్జీకి శ్రీ బెజ్నేవ్ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : అంతర్జాతీయ సమస్యలపై పరస్పరం అభిప్రాయాలు తెలియజేసుకునే ప్రయత్నంలో భాగంగా సోవియట్ అధ్యక్షులు శ్రీ బ్రెజ్నేవ్ ప్రధాని శ్రీ మొరార్జీకి ఒక లేఖ వ్రాసినట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే లేఖలోని వివరాలు తెలియరాలేదు. శ్రీ మొరార్జీ భారత విదేశాంగ మంత్రితో కలిసి మాస్కో సందర్శించిన సమయములో ఇరు పరస్పరం అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవాలనే అంగీకారానికి వచ్చినట్లు తెలియవచ్చింది.

—:o:—

సమితిలో వియత్నాం ప్రతినిధిస్వదేశానికిరప్పింపు

హాంకాంగ్, ఫిబ్రవరి 6: ఐక్యరాజ్య సమితిలోని తన ప్రతినిధిని వియత్నాం వెనుకకు పిలిపించింది.

నేటినుంచి జూనియర్ లెక్చరర్ల సమ్మె

హైదరాబాద్— ఫిబ్రవరి 6: వేతనాలను పెంచుతూ సవరించాలన్న తమ కోర్కెకు మద్దతుగా— ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన 3,500 మంది జూనియర్ లెక్చరర్లు రేపటినుండి నిరవధిక సమ్మెను ప్రారంభిస్తున్నారని— రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. హనుమంతరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ప్రభుత్వేతర కళాశాలల్లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది జూనియర్ లెక్చరర్లుకూడా తర్వాత సమ్మెలో చేరవచ్చునని ఆయన చెప్పారు. తమ కోర్కెకు మద్దతుగా ఫిబ్రవరి 8 నుండి కార్యనిర్వహణ సంఘం సభ్యులు ఇద్దరు నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారని శ్రీ రెడ్డి తెలిపారు.

ప్రస్తుత వేతనాలు స్కేలు రు. 40—రు. 800 మంచి రు. 700—రు. 1600 కు పెంచాలని— డిగ్రీ కళాశాలలోని జూనియర్ లెక్చరర్లలో వారిని సమానం చెయ్యాలని జూనియర్ లెక్చరర్లు కోరుతున్నారు.

ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు నిలబెట్టుకోవడంలేదని శ్రీ రెడ్డి ఆరోపించారు.

మహారాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మె విరమణ

బొంబాయి, ఫిబ్రవరి 6 :: మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగులు పాక్షిక ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు, ఉపాధ్యాయులు 54 రోజులుగా చేస్తున్నసమ్మెనుఉపసంహరించాలనిఉద్యోగుల సంఘాల సమన్వయ సంఘం నేటి తెల్లవారు రూమున ఏకగ్రీవంగా తీర్మానించింది.

సమ్మెను ఏకపక్షంగా విరమిస్తున్నట్లు సమన్వయ సంఘం ఈ తెల్లవారు రూమున సుమారు 2 గంటలవరకు కొనసాగిన సమావేశాంతరం ప్రకటించింది. ఉద్యోగులు నేటి ఉదయం నుంచి తమ విధులకు హాజరు అవుతారని కూడా సమన్వయ సంఘం తెలిపింది.

హరిజనుల పేరిట శ్రీమతి గాంధీ స్వార్థ పూరిత ఉద్యమాన్ని ప్రారంభించే ప్రమాదం

—ప్రజలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

బెంగుళూరు: ఫిబ్రవరి 6: పి కమిషన్‌లో పరాజయంలో తన వ్యక్తిగత ప్రయోజనాలనుకాపాడుకుంటూ శ్రీమతి గాంధి పాల్పడుతున్న అవినీతి పేరిట ఆందోళన ప్రారంభించమన్నారని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రజలకు హెచ్చరిక చేశారు.

చారిత్రకమైన లాల్‌బాగ్ బ్రాస్ పాపులో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రెడ్డి— వ్యక్తిగత నియంతృత్వాన్ని నిరంకుశత్వాన్ని విషయంలో కూడా ప్రజలు ధిక్కారం వెల్లడించారు.

తాము కుమారి గాంధి నాయకత్వాన్ని కోరుకుంటే తమకు కాంగ్రెసు అధ్యక్షులుండి అధ్యక్షులుండరాదా అని కోరిందని శ్రీ రెడ్డి అన్నారు. కాంగ్రెసు పార్టీ విర్మాణాన్ని ప్రజలద్వారా స్థాపించుకుంటే, దేశ పేరిట (ఇందిరా గాంధి)కి చైనా ఆధిపత్యం కింద శిక్షలు వేసుకుంటూ వ్యక్తి నిరంకుశత్వంగా వ్యవహరించాలని వాంఛించిందని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రజాస్వామికంగా ఎంతమాత్రం వ్యవహరించజాలదని, కాంగ్రెసు పార్టీ తన స్వస్థత్వాన్ని నిలుపుగా ఉండాలని కోరిందని కూడా ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధి తన ధ్రువ మంత్రివర్గంలో 8 మంది కాంగ్రెసు అధ్యక్షులను నామకరించారు— పార్టీ ప్రజాస్వామికంగానిలిచేయాలని, అది నిజమైనట్లు నిరూపించుకుంటే, కాంగ్రెసు అధ్యక్షులు తమకు కూడా చైర్ లగమన్నారని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

పార్టీలోఅంతరింగికప్రజాస్వామ్యం ఉండాలని తాము కోరడంలో పార్టీకి జరిగిన అన్యాయమేమిటి? అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు. పార్టీ పేరిట ఇలా వ్యక్తి నియంతృత్వం కూడదని, అది నియంతృత్వానికి చెందిన వ్యవహారమని, ప్రజాస్వామికంగా పని చేయాలని శ్రీ రెడ్డి స్పష్టంచేశారు.

ఎలక్షన్ పబ్లిసిటీ

1978 ఫిబ్రవరిలో జరుగబోవు అసెంబ్లీ ఎన్నికలకు కావలసిన వాల్‌పోస్టర్లు, తోరణములకు పనికివచ్చు కాగితపు జండాలు, బేడ్జీలు, పగైరాలు సకాలములో సప్లయి చేయగలము.

సుధాకర్ లితో ప్రింటర్స్

ఊర్వశి థియేటర్ ఎదుట, గాంధీనగర్,
విజయవాడ – 3. ఫోన్ : 74567
ఆటోనగర్, విజయవాడ–7. ఫోన్: 86256

ఆంధ్రసచిత్ర వారపత్రిక

17-2-'78 సంచిక విశేషాలు

"ఫిల్మోత్సవ్-78" చిత్రాలు వాటి విశేషాలు (జ.వి.జి)

★

మూడు కథలు

అడవి-సముద్రం; చీకటిచిమ్మే దీపం; పూర్తికాని డైరీ

★

రాగమాలిక - సీరియల్

★

మాజికల్ సస్పెన్షన్ - మాయాజాలం మతికట్టు ఇంకా మామూలు శీర్షిక లన్నిటితో...

వెల మామూలే

మీ కాపీకై ముందుగా చెప్పివుంచండి !

పంచాయితీరాజ్, కృష్ణా.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారి కార్యాలయము,
పంచాయితీరాజ్, సెక్షన్ డివిజన్, కృష్ణా, చిలకలపూడి

టెండరు నోటీసు నెంబరు 1/77—78 తేది 2—2—78

నీలు వేయబడిన, టెండర్లు, నిర్ణయించిన ఫారములో ఈ క్రింద నుదహరించబడిన పనులకు కృష్ణాజిల్లా, పంచాయితీరాజ్ సెక్షన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజినీరు, చిలకలపూడి వారిచే ది 16—2—7 సాయంత్రము గం 4—00 ల వరకు తీసుకొనబడును. ఆదేరోజు సాయంత్రం గం 4—15 నిముషములకు, టెండరు దార్లు సమక్షములో టెండర్లు తెరువబడును.

పంచాయితీరాజ్ సెక్షన్ డివిజను, ఎగ్జిక్యూటివ్ యింజనీరు, కృష్ణా, చిలకలపూడి వారిచే ది. 3—2—78 వరకు ఆఫీసు పనిచేయు రోజులలో పనిచేయు వేళలందు టెండరు ఫారములు ఖరీదు "కృష్ణాజిల్లాపరిషత్ జనరల్ ఫండ్సుకున్నూ," "సెల్సుటాక్సు" 400 జనరల్ సెల్సుటాక్సు"కున్నూ జమచేసి, వేరువేరుచలానాలను దరఖాస్తుకుజతపరచవలెను. టెండరు ఫారములు ది 15—2—1978 న యివ్వబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనియొక్క పేరు	ప్రథమ ధరావతు	కాంట్రాక్టు పనిదతి	పనిచేయు టకువిర్ణ యించిన కాలము	టెండరు ఫారము ఖరీదు	అమ్మకపు వన్ను
1	కొల్లేటికోటలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలభవననిర్మాణం	రు. 5000	ఎల్.సి.	12 నెలలు	రు. 25.00	రు.పై 1.05

(సం.) యమ్ రాఘవులు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
పంచాయితీరాజ్ సెక్షన్ డివిజన్, కృష్ణా, చిలకలపూడి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారి కార్యాలయము
ఆర్ అండ్ బి డివిజన్, గుంటూరు-4

ఒక ప్రముఖ వంతెనపై లెవిటోల్ లీజుకు బహిరంగ వేలం ప్రకటన

సేల్ నోటిఫికేషన్ నం. A7/3129/77—78 తేది 20—1—78

ఈ క్రింద తెలియపర్చిన వంతెనపై 1978—79 (అనగా) 1—4—1978 నుండి 31—3—1979 వరకు టోల్ రుసుము వసూలు చేసుకొను హక్కును, 1851 ఇండియన్ టోల్స్ అక్ట్సు మరియు 1884 ఇండియన్ టోల్సు అక్ట్సులోని నిబంధనలనుసరించి ఈ క్రింద తెలియజేసిన తేదీన బహిరంగవేలములో విక్రయించబడును.

వ.నెం.	వంతెన పేరు	కాపలసిన సొత్తెన్ని	అమ్మకం తేది	అమ్మకం స్థలం	ధరావతు	అమ్మకం నిర్వహించు అధికారి
1.	2.	3.	4.	5.	6.	7.
1.	వోల్డ్ మద్రాసురోడ్డులో కి.మీ.30.4 (పై 18/7) వద్ద (పెద వంతిపాడు రోడ్డుసమీపంలో) పల్లమడవాగుకు అడ్డముగాగల వంతెన.	రు. 5000	20.2.78 మ.3.00గం.	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారి కార్యాలయం, ఆర్.&బి. కలక్టరేట్ ఆవరణ, గుంటూరు.	రు. 2175	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్.&బి. గుంటూరు.

31—1—76 తేది సేల్ నోటిఫికేషన్‌లో తెలిపిన యితర షరతులు, నిబంధనలు అమలులో నుండును. ప్రభుత్వ నిలకడపాట మొత్తం రు. 87000. పాటదారులు వేలం సమయంలో హాజరుకావలెను.

(సం.) ఇ ఇ పీటర్, బి ఇ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్.&బి.

భారత ఆహార సంస్థ

రీజినల్ ఆఫీసు: 10-2-2, ఏ. పి. గార్డ్స్, హైదరాబాద్-500004

రవాణా కంట్రాక్టర్ల నియామకము

ఈ క్రింది మార్గములలో 20—3—1978 నుండి లేదా నిర్ణయించే మరియొక తేది నుండి రెండు సంవత్సరముల కాలము ఆహార ధాన్యములు లోడ్డు ద్వారా రవాణా చేయుటకు కంట్రాక్టర్లను నియమించుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరము	ధరావతు	సెక్యూరిటీ డిపాజిటు
1.	2.	3.	4.
1.	నల్గొండ, పుడ్‌కార్పొరేషన్ గోడౌన్స్ నుండి సారంగపూర్, పుడ్‌కార్పొరేషన్ మోడర్న్ రైస్‌మిల్లుకు మరియు యూరు వైపులకు.	రు. 1500	రు. 7500
2.	సూర్యాపేట, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్/ పుడ్‌కార్పొరేషన్ (ఇండస్ట్రియల్ ఎస్టేట్) నుండి సారంగపూర్, పుడ్‌కార్పొరేషన్ మోడర్న్ రైస్‌మిల్లు వరకు మరియు యూరువైపులకు.	1300	6500
3.	చిట్యాల, పుడ్ కార్పొరేషన్ గోడౌన్ల నుండి సారంగపూర్ పుడ్‌కార్పొరేషన్ మోడర్న్ రైస్‌మిల్లుకు మరియు యూరు వైపులకు.	800	4000
4.	మిర్యాలగూడ పుడ్‌కార్పొరేషన్ డిపో / మోడర్న్ రైస్ మిల్లు నుండి సత్తెనపల్లి పుడ్‌కార్పొరేషన్ మోడర్న్ రైస్‌మిల్లుకు మరియు బరువైపులకు.	1200	6000
5.	సూర్యాపేట, సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్/ (ఇండస్ట్రియల్ ఎస్టేట్) నుండి, సత్తెనపల్లి మోడర్న్ రైస్ మిల్లుకు.	1400	7000

టెండర్ల ఫారములను వేర్వేరు టెండరు ఫారమును కొనగోలు చేయవలెను. రు. 15—66 నంబరు చెల్లించి (తిరిగి యివ్వబడదు) పొందిన నిర్ణీత ఫారములో (యితరులకు మార్చుకొనరాదు) టెండర్లు సీనియర్ రీజనల్ మేనేజరు, పుడ్‌కార్పొరేషన్ వారికి పై అడ్రసుకు 21—2—78 సా. 3 గంటలలోపు రాకుల చేరువలెను. సదరు టెండర్లు అదేదినము సా. 3—30 గంటలకు తెరువబడును. ప్రతి టెండరుతోనూ పైన 3 వకాలంలో సూచించిన ధరావత్తు పుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిపేర ఏదేని షెడ్యూల్ బ్యాంకు/జాతీయ బ్యాంకుపై డ్రా చేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో జతపర్చవలెను.

ధరావత్తు చెల్లించబడని టెండర్లు మరియు షరతులలో కూడిన టెండర్లు విరాకరించబడును. విజయము పొందిన టెండరరు రు. 5ల నాన్‌జుడిషియల్ స్టాంపు పేపరుపై అగ్రిమెంటు వ్రాసియిచ్చి పై (4) వ కాలంలో సూచించిన సెక్యూరిటీ డిపాజిటులో టెండరు అంగీకరించిన ఒకవారంలోజులోగా చెల్లించవలెను. సెక్యూరిటీ డిపాజిటులో 50% ను నిర్ణీత సమయంలోగా చెల్లించుటకు, మిగిత 50%లో, కాంట్రాక్టుకు సంబంధించిన అనుమతించిన ప్రతిబిల్లు నుండి 5% వంతున మినహాయించుకొనుటకు వీలు కల్పించబడినది.

టెండరు ఫారములు అమ్మకమును సీనియర్ రీజనల్ మేనేజరు, పుడ్‌కార్పొరేషన్ వారి వద్ద పై అడ్రసులో అన్నిపనిదినాలలోనూ ఉ. 11 నుండి సా. 4 గం. మధ్య 20.2.78 తేదివరకు మరియు 21—2—78 మ. 1 గం. వరకు లభించును.

ఆకివీడులో జనతా ప్రచారం

ఆకివీడు, ఫిబ్రవరి 5 : ఉండి నియోజక వర్గం జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ఇందుకూరి అచ్యుత రామరాజు విడుదల కోరుతూ నేడు ఆకివీడు గ్రామములో ఎన్నికల శిబిరమును శ్రీ పి. వి. ఎన్. తిమ్మరాజు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పొట్టి వీరయ్య ముఖ్యఅతిథి. శ్రీ జాపూడి కృష్ణమందిరాన సెంటరులో శ్రీ తిమ్మరాజు జనతాపార్టీ కండువాను ఎగురవేశారు. ఈ సందర్భంలో మెయిన్‌బజారు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఆకివీడు సర్పంచి శ్రీ వీరమల్లు రాజకృష్ణారావు అధ్యక్షత వహించారు. స్థానిక జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ కొర్లి సీతారెడ్డి జనతా పార్టీ అభ్యర్థి శ్రీ ఇందుకూరి అచ్యుతరామరాజును సభకు పరిచయం చేశారు. ఆకివీడు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ పి. వి. ఎన్. తిమ్మరాజు సభను ప్రారంభించగా శ్రీ రావు కృష్ణారావు, మహమ్మదీయ సంఘాధ్యక్షులు శ్రీ ఎం. డి. బషీర్‌తుల్లా షరీఫ్, శ్రీ బొమ్మా రెడ్డి కోటిరెడ్డి, శ్రీ సి. హెచ్. లక్ష్మణస్వామి, మార్క్సిస్టుపార్టీ తరపున శ్రీ గుత్తుల సూర్యారావు మొ. వారు జనతాపార్టీ అభ్యర్థికి విజయాలు చేకూర్చవలసిందిగా ప్రసంగించారు.

ఈ సమావేశానికి సుమారు 1500 మందిదాకా హాజరైనారు. శ్రీ అచ్యుతరామరాజును హరిజనులు వెనుకబడిన తరగతులవారు బలపర్చుచున్నారు. చోలపాలెంగ్రామంలో జనతాపార్టీ ఎన్నికల కార్యాలయంను తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ అధ్యక్షులు శ్రీ గోకరాజు రంగరాజు ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

విశాఖ జిల్లాలో 307 కిలోల గంజాయి స్వాధీనం: ఇద్దరి అరెస్టు

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 : పెందుర్తి సమీపంలోని గోరుపల్లిలో ఎక్సయిజు అధికార్లు దాడి జరిపి రు. 20 వేల విలువైన 307 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

సరకును ఒంగోలుకు రవాణా చేస్తుండగా ఎట్టుకొన్నారు. ఎక్సయిజు సూపరింటెండెంట్ శ్రీ బి. ఎస్. ప్రభాకరరావు ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎక్సయిజు సూపరింటెండెంట్ శ్రీ వి. రామమోహనరావు, ఇన్స్పెక్టరు శ్రీ ఎం. జానయ్య ఈ దాడి జరిపారు. (స్వ. వి.)

మిషనరీ

అన్ని రకములైన మరియు సైజులలో వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్, పాలిష్డ్ యంత్రములు అమ్మబడును. వెంటనే సరుకు భద్రపరచుకొనుటకు గోడౌను సదుపాయం కూడా గలదు. MODI SHOW ROOM 16E, Armenian Street, Madras.1

వైద్యం

హోమియోపతి వైద్య శిక్షణ వివరాలు ఇంటివద్దనే తపాలు మూలంగా తెలుసుకోవచ్చును. ఉచిత వివరాలకు:
హోమియోపతి స్టడీ సర్కిల్, 21, టవరు హౌస్ రోడ్డు, మధురై—625001. తమిళనాడు.

జ్యోతిష్యము

5 సం. లోపు మీ అదృష్టము, పుత్రి, వ్యాపారం ఉద్యోగం స్త్రీసుఖంగలదా రాలు వ్రాసిరు 3.50 కు వి.పి. చేయబడును. పండు పేరు, మీ పేరు, వయస్సు, వ్రాసేట్లు వ్రాయండి పండిట్ భాస్కర్ జ్యోతిషాలయం, బాలాజీ నగర్, తెనాలి— 2.

పోలీసు పోయినది

రైస్ ఇన్‌సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా డివిజనల్ ఆఫీసు, హైదరాబాదు.

శ్రీ చరకు రాజారెడ్డి పేర్న ది లక్ష్మీ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నెం. 58261604 తో జారీచేయబడిపున్న పాలసీ పోయినదని తెలుపడమైనది. ఈరోజు లగాయితు ఒక నెలలోగా మాకు ఏ విధమైన అభ్యంతరములు రానియెడల డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

సీనియర్ డివిజనల్ మేనేజర్.
ది: 6.2.48. స్థలం: హైదరాబాదు.

ప్రకటన

నా కృషియంటు పటమట వాసుప్రసాదులు కోలా గాలమ్మగారి సంజాయిషిని పొందు తెలియచేయుట ఏమనగా నా కృషియంటు. షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన 29—12—1960 రిజిస్టర్డు క్రయ డస్తావేజు నెం. 4419/60 దాన సంబంధములు క్రింద పొయినది. నా కృషియంటు సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములుకల్గియున్నారు. నా కృషియంటు షెడ్యూలు ఆస్తిని తాకట్టు పెట్టి అప్పు తీసుకొనుటం, ఎవరి కైనను ఆక్షేపణలు యున్న ఈ ప్రకటన చూసిన మూడు రోజులలో ఆక్షేపణలు తెలియపర్చవలసిందిగా యిందుమూలముగా తెలియచేయడమైనది. షెడ్యూలు: విజయవాడపటమట గ్రామంలోని 03 నెం. స్థలము అందులోని సెంకుటింటిపొద్దులు.
తూర్పు : రాజవీధి.
దక్షిణం : శిరిశాన నర్సయ్య యిల్లు.
పడమర : సేక్ పాపాసాహెబ్ దాఖా
ఉత్తరం రంగావెంకట్రామయ్యగారిదాఖాబాళ్లు.
యు. ఎస్. విశ్వేశ్వరరావు, అడ్వొకేట్
దుర్గాగ్రహారం, విజయవాడ—2

రాజకీయ పార్టీలచే జాతీయ పతాకం వినియోగంపై నిషేధం

— బిల్లు సిద్ధమైనట్లు దేశీయాంగమంత్రి వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 6: జాతీయ త్రివర్ణ పతాకను, ఏదయినా రాజకీయ పార్టీ తన జెండాగా ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లును న్యాయ మంత్రితో కూడ రూపొందించిందని దేశీయాంగమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ బిల్లును కేంద్ర క్యాబినెట్ ఆమోదించే వరకు, దానిపై ఎటువంటి వివరణలు చెప్పజాలకోలేదని ఆయన అన్నారు.

జాతీయ త్రివర్ణ పతాకాన్ని తమ పార్టీలు వాడుకోవడాన్ని కేంద్రం నిషేధిస్తే అందుకు వ్యతిరేకంగా పోరాటం సాగించగలమని ఉభయ కాంగ్రెస్‌లు ప్రకటించిన విషయాన్ని శ్రీ చరణ్‌సింగ్‌దృష్టికి తేగా, జాతీయ జెండాను పార్టీ జెండాగా వినియోగించరాదన్నది తమ వ్యక్తిగత అభిప్రాయమని ఆ పద్ధతి ప్రజలకు, పోలీసులకు ఎంతో సందిగ్ధ పరిస్థితినికల్పిస్తుందని ఆయన అన్నారు.

జాతీయ జెండాను రాజకీయపార్టీలు వినియోగించుకోవడం, కాంగ్రెసుకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్య కాదని అండిస్తూ జాతీయ జెండాను వినియోగించుకుని అన్ని పార్టీలకు వ్యతిరేకమని, శ్రీ చరణ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సమస్య పై ప్రభుత్వం ఇంత ఎట్టి నిర్ణయమూ తీసుకోలేదని ఆయన చెప్పారు.

కరుణానిధి, ఆయన సహచరులపై వచ్చిన ఆరోపణలపై సర్కారియా కమిషన్ విచారించి సమర్పించిన నివేదికపై తీసుకోబోయే చర్య గురించి ప్రశ్నించగా, అది రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్య అని శ్రీ చరణ్‌సింగ్ జవాబిచ్చారు. తాము ఈ కమిషన్ ప్రాథమిక నివేదికను చూసామని, తరాత దానిగురించి వినలేదని, ఢిల్లీ వెళ్లగానే సర్కారియా కమిషన్ నివేదిక ఫైలును చూడగలమని ఆయన చెప్పారు.

సర్కారియా కమిషన్ నివేదికపై కేంద్ర ప్రభుత్వం ఏదయినా చర్య తీసుకుంటోందని తాము భావించటం లేదని చర్య తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

శ్రీమతి గాంధీపై వచ్చిన ఆరోపణల దర్యాప్తు

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీపై వచ్చిన రెండు అవినీతిఆరోపణలకుంబై దర్యాప్తు సాగుతోందని, దర్యాప్తు సమయంలో ఏదయినా ప్రాథమిక నేరారోపణ జరిగితే, ప్రభుత్వం మరి కొంత ముందుకు వెళ్లి చర్య తీసుకొన గలదని శ్రీ చరణ్‌సింగ్ చెప్పారు.

ఈ దర్యాప్తులు అవినీతికి సంబంధించినవని, ఎమర్జన్సీ అత్యాచారాలను దర్యాప్తు చేస్తున్న షా కమిషన్‌తో వీటికి ఎట్టి సంబంధమూలేదని ఆయన ప్రశ్నించారు.

షా కమిషన్ ఎదుట సాక్ష్యమివ్వడానికి శ్రీమతి గాంధి నిరాకరించడాన్ని ప్రస్తావించి, కోర్టుల్లో ఆమె పై చర్యలు తీసుకుంటాయని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో వాజపేయి సుహృద్భావ పర్యటన: ఆదిలోనే కాశ్మీర్ ప్రస్తావన

ఇస్లామాబాదు, ఫిబ్రవరి 6: భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి పాక్ విదేశ వ్యవహారాల సలహాదారుడు శ్రీ ఆగాషాహీ నేడు ఇక్కడ గంట సేపు జరిపిన సమావేశంలో కాశ్మీర్ సమస్య పై కూడా చర్చించారు.

ఈ సమావేశం పాక్ విదేశాంగశాఖ కార్యాలయంలో జరిగింది.

ఆగాషాహీ పత్రికల వారితో మాట్లాడుతూ తాము కాశ్మీర్ పై కూడా చర్చించామని చెప్పారు.

తాము జమ్మూ—కాశ్మీర్ సమస్య పై పరస్పరం అభిప్రాయాలు తెలుపుకున్నామని అన్నారు.

చర్చల వివరాలు మాత్రం వెల్లడి కాలేదు.

కాశ్మీర్ భారతిళ్లో అంతర్భాగమన్న విషయాన్ని పాక్ నాయకులకు స్పష్టం చెయగలమని శ్రీ ఎ. బి. వాజపేయి ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చే ముందు విలేకరులతో చెప్పారు.

భారత్, పాక్‌ల మధ్య మామూలు సంబంధాలు నెలకొనడం కాశ్మీర్ సమస్య పరిష్కారం మీద ఆధారపడి వున్నదని పాకిస్తాన్ భావిస్తున్నది.

వాజపేయి— ఆగాషాహీల సమావేశం ఒప్పందం అయిలు గురించి కూడా చర్చించినట్లు తెలుస్తున్నది.

భారత విదేశాంగమంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి నేడు పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వచ్చారు. ఆయన ఇక్కడ మూడు రోజులుంటారు.

విమానాశ్రయంలో పాక్ విదేశ వ్యవహారాల సలహాదారు శ్రీ ఆగా షాహీ శ్రీ వాజపేయికి స్వాగతం చెప్పారు.

విమానాశ్రయంనుంచి ఇద్దరు నాయకులు కలసి వెళ్లి వెంటనే సంభాషణలు ప్రారంభించారు.

వాజపేయి సుహృద్భావ పర్యటన విమర్శకు వచ్చారు, చర్చలకు అవకాశం ఏర్పడుతుందని, ఉభయ దేశాలకు ఆమోదకరమైన విషయాలపై చర్చలు జరుపుతారని పాక్ రేడియో తెలిపింది.

శ్రీవాజపేయి తన మూడు రోజుల కార్యక్రమంలో పాక్ సైనిక ప్రభుత్వాధినేత జనరల్ జియాను, పాక్ అధ్యక్షుడు ఫజల్ ఇలాహి చౌదరిని కలుసుకుంటారు.

గత 12 సంవత్సరాలలో భారత్ నుంచి ఉన్నతాధికారి పాక్ రావడం ఇదే ప్రథమం. 1966 లో శ్రీ స్వరణ్‌సింగ్ పాకిస్తాన్ వచ్చారు.

భారత విదేశాంగమంత్రి వెంట పాకిస్తాన్ వచ్చిన బృందంలో విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా కూడా వున్నారు.

ఇస్లామాబాద్ వెళ్లేముందు శ్రీ మెహతా పాలం విమానాశ్రయంలో పత్రికావారితో మాట్లాడుతూ, పాకిస్తాన్‌లో స్నేహ, సౌహార్ద సంబంధాలు నెలకొల్పుకోవాలనికి వెడుతున్నామని, ఎలాంటి ప్రతిపాదనలు తీసుకువెళ్లడంలేదని, అయితే ఏ విషయం ప్రస్తావనకు వచ్చినా చర్చించడానికి తాము సిద్ధంగానే వున్నామని చెప్పారు.

పాకిస్తాన్‌వారు కాశ్మీర్ సమస్యను ప్రస్తావిస్తే మీరు ఏమి చెబుతారు అని విలేకరులు ప్రశ్నించగా శ్రీ మెహతా సమాధానమిస్తూ, కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి అందరికీ తెలిసినదేనని అన్నారు.

తమ పర్యటన ఉభయ దేశాల మధ్య సుహృద్భావం నెలకొనడానికి దోహద పడగలదని భావిస్తున్నామని వాజపేయి విలేకరులతో చెప్పారు.

ఇరాన్ రాజు చర్చలు

ఇరాన్ రాజు షాన్ ఇక్కడ పాక్ సైనిక ప్రభుత్వాధినేత జనరల్ జియావుల్‌హక్‌తో చర్చలు జరిపారు. పాక్ అధ్యక్షుడు ఫజల్ ఇలాహి చౌదరిని కూడా ఇరాన్ రాజు కలుసుకున్నారు.

ప్రభుత్వ అతిథిగా సంజయ్‌గాంధీకి మర్యాదలు: విమద్‌లాల్ కమిషన్‌కు వెంగళరావు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6 : సంజయ్ గాంధి గుంటూరు వచ్చినప్పుడు తాము స్వాగతం చెప్పలేదని, దీనికి కొందరు శ్రీమతి ఇందిరాగాంధికి ఫిర్యాదు చేశారని అందువల్ల తాము హైదరాబాద్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విమద్‌లాల్ కమిషనుకు తెలిపారు.

సంజయ్ పర్యటన సందర్భంగా ఏవిధంగా బస్సులు నడపవలసిందిగా తాము ఆర్. టి. సి. ని కోరలేదని, నిజమే ఏర్పాటు చెయ్యమని కాలేజీలను కోరలేదని ఆయన చెప్పారు.

హెలిపాడ్ నిర్మాణానికి తాము ఎవరికీ ఎట్టి ఆదేశాలు యివ్వలేదని, వాస్తవానికి ఢిల్లీ నుంచి ఎయిర్‌కోస్ట్ చీఫ్‌మార్షల్ శ్రీ కరణ్‌దీప్‌సింగ్, మరి కొందరు వైమానిక దళ అధికారులు వచ్చి హెలిపాడ్ నిర్మాణంపై రహస్య చేశారని ముఖ్యమంత్రి చెప్పడించారు. 1976 డిసెంబరు ఒకటవ తేదీన శ్రీ రామన్ ఈ విషయంపై నిరసించాడని ఆరోపణను కూడా ఆయన తిరస్కరించారు.

అనంతరం మహజరుదారుడు తరపున న్యాయవాది శ్రీ శివరామశాస్త్రి ముఖ్యమంత్రిని ప్రశ్న పరీక్ష చేశారు.

సంజయ్‌గాంధి రోడ్డు మార్గాన ఆస్వాదించినా, ప్రభుత్వ అతిథిగానే మర్యాదలు పొందినాని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలను ఏర్పాటుచేయాలని ఆయన చెప్పారు.

సంజయ్‌గాంధి హైదరాబాదు విడుదలని మీరు అభ్యర్థించారని ప్రశ్నించగా, ప్రధాని కుమారుడనిగా, కాంగ్రెసు వారిని ఆయనను అభ్యర్థించామని ఆయన అన్నారు.

గౌహతి బి. ఎ. సి. సి. నాటికి సంజయ్ గాంధి కాంగ్రెస్ పక్షుడేనని అక్కడ ఆయనను రాష్ట్రంలో పర్యటి. చవలసిందిగా కోరామని ముఖ్యమంత్రి అన్నారు.

మరొక కాంగ్రెసువారికి ఇంతటి స్వాగతం యిచ్చి వుండేవారా అని అడగ్గా, ఇది ఒక విధానం అని ఇచ్చివారికి చెప్పాను కదా అని ఆయన అన్నారు.

విజయవాడలో నేటి సినిమాలు

అలంకార్	–	నిలిచి గెల్చుడు
అప్సరా	–	ఆధిపత్య ఆధిరాత (హిం)
అపూర	–	ఖుమిగోళ
,,	12గం.	మేరాజీవన్ (హిం)
దుర్గాకళామందిరం	–	రాయుడు బాబు
జైహింద్	–	ఖర్గ్రధినస్సు
,,	11 గం	బాగ్దాద్ వీరుడు
కళ్యాణచక్రవర్తి	–	అతిసాధ్రి
కుమారధార	–	ఆత్మీయుడు
,,	11.30గం.	బంగారుపాప
లక్ష్మీ	–	పట్టాభిషేకం
లీలామహాల్	–	లోగన్స్‌రన్ (ఇం)
మారుతి	–	అప్పుదమ్మల అనుబంధం
నవజ్యోతి	–	మురళీలోల
నేపథ్య	–	గండుపావురపిల్ల
నవరంగ్	–	జైరాబాద (హిం)
రాధా	–	స్వామి అయ్యప్ప
రాజకుమారి	–	అమందినం
రామా	–	దేవతలారా దీవించండి
శాంతి	–	మేలుకొలుపు
,,	12 గం	రైలామజ్జ (హిం)
శ్రీమహాల్	–	మేరేపాపాబాబ్ (హిం)
శివాజీ	–	ఇంటికిదీపం ఇల్లాలే
,,	11 గం.	స్వామి అయ్యప్ప
ఊర్వశి	–	షోలె 70 ఎం ఎం. (హిం)
వెంకటేశ్వర	–	పట్టాభిషేకం
విజయ	–	పెళ్లినాడు
విజయ	–	కొంగరాయుడు
,,	12 గం.	రేగుచుక్క

ఏటమాట

సూర్యమహాల్	–	ఇడారాముడు
జ్యోతి	–	హాం కీసే కంపనీ
సోహన్ దాస్	–	ఆత్మీయులు
రామకృష్ణ	–	రివాల్వర్ రాణి

గొల్లపూడి

రామమందిర	–	కిండుపాడియాలు
		గుణగా
సాంగోపాంగ	–	నిప్పులాంటివాడు
		పాప
శివాజీ	–	దేవుడుతా దొంగలముఠా

ఆనందమార్గ్ విమర్శకుల వైఖరి: కార్యదర్శి వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 6 : తమ సంస్థ అతి స్వల్ప కాలంలోపే సాధించిన ప్రగతిని ప్రజల ఆదరణలను గమనించి, ఆధ్యాత్మికవాదాన్ని వ్యతిరేకించే రష్యన్ కమ్యూనిస్టులు ఆందోళన చెందుతూ, తమ సంస్థపై దుష్ప్రచారం చేస్తున్నారని తమ సంస్థ పటిష్టంగా వున్న అస్ట్రేలియా, లండన్ ముఖ్యగు దేశాల్లో కె. జి. బి. సంస్థ హింస విధ్వంసకర కార్యకలాపాలను ప్రారంభించిందని, ఆనంద్ మార్గ్ ప్రచారక సంఘం కేంద్ర కార్యదర్శి ఆచార్య లవీయమానంద అవధూత పేకక్కడ ఆరోపించారు.

విలేకరులతో మాట్లాడుతూ, మన దేశంలో కూడా దుర్మార్గపు రాజకీయకుటిలా, వారి పిలుపులను పి. సి. ఐ. వారు ఆనంద్‌మార్గ్ సంస్థపై చెడుమ ప్రచారం చేస్తున్నారని, జనతాప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసే నియంత్రిత్వ పాలనను స్థాపించాలన్నదే వారి ప్రయత్నమని ఆయన ఎత్తిచూపించారు. జనతా నాయకుల మన్నన్నలను కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు కొందరు పక్షపాతాన్ని పట్టిస్తున్నారని, ఆయన ఆరోపించారు. నిజమయిన దుండగులను పట్టుకోవడంలో తమ సంస్థ ప్రభుత్వానికి సహకరిస్తుందని, పిసా వాదిని తమ పత్రిక సూత్రాలకే విరుద్ధమని చేస్తూ ఆనంద్‌మూర్తి కూడా ఈ విషయాన్ని ఇటీవల స్పష్టం చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు.

ఆనందమూర్తిజీ వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా విడుదల చేయాలని, పై కేసులపై పునః విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏక మానవ సమాజ స్థాపన, జాతుల పట్ల హింసలను అరికట్టడం సాంఘిక శత్రుత్వ, అవినీతి అహింస, విద్యా సౌకర్యాలు అవాధ విద్య పెంపకం, ప్రకృతి పరిరక్షణల్లో బాధితులకు సేవ మున్నగు తమ సంస్థ కార్యకలాపాలను ఆయన వివరించారు.

ఆనందమార్గ్ సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ బహిరంగసభ జరిగింది.

తిరుమల తిరుపతి దేవస్థానములు

శ్రీ టి. టి. డి. మోటరు ఆండుమూల హుండీలద్వారా రాబడిన వెండి, రాగి పాత్రలు, వాచీలు, కమ్మలు, బట్టలు, పనికిరాని బంగారపుముక్క మొదలైనవి వేలంవేయబడును.

తేది : 16 మరియు 17 ఫిబ్రవరి 1978.

సమయము : ఉ. 10—00 గంటలు

స్థలము : టి. టి. డి. హుండీ ఆఫీసు, తిరుపతి.

ప్రాథమిక డిపాజిటు : టి. టి. డి. జమానాలో రు. 1000 లను నగదుగా మాత్రమే చెల్లించవలెను.

